www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక -209 శుక్రవారం11 అక్టోబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# 'స్టేట్' మారాల్సిందే!

## ఏపీ, తెలంగాణ ఐఏఎస్, ఐపీఎస్, లకు డీవోపీటీ ఆదేశం

**ఏపీకి రానున్న ఐదుగురు ఐఏఎస్, ఇద్దరు ఐపీఎస్ లు**

**ఏపీ నుంచి ముగ్గురు ఐఏఎస్ లు తెలంగాణకు**

**ఈనెల 16వ తేదీలోపు రిపోర్ట్ చేయాల్సిందే**





హైదరాబాద్,అక్టోబర్ 10(ప్రజావినికిడి: తెలంగాణలో కొనసాగుతున్న పలువురు ఐఏఎస్ అధికారులను ఏపీ కేడర్‌కు కేటాయిస్తూ కేంద్రం ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు ఆయా ఐఏఎస్ అధికారులు వెంటనే ఏపీలో రిపోర్ట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా కొనసాగుతున్న ఆమ్రపాలి కాట, విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్న రోనాల్డ్ రోస్, వాణిప్రసాద్, ప్రశాంతితో పాటు పలువురు అధికారులను ఏపీ కేడర్‌కు కేటాయిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కేడర్ విభజనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణకు కేటాయించాలన్న ఐఏఎస్, ఐపీఎస్‌ల అభ్యంతరాలను తోసిపుచ్చింది. వాకాటి కరుణ, రోనాల్డ్ రోస్, ఆమ్రపాలి, వాణీప్రసాద్, మల్లెల ప్రశాంతి తదితర అధికారులు తమను తెలంగాణకు కేటాయించాలని కేంద్రాన్ని అభ్యర్థించారు. అయితే, వారందర్నీ తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లాలని కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు ఐఏఎస్ అధికారుల పేరుతో లేఖను రాస్తూ.. వాటి కాపీలను తెలంగాణ, ఏపీ చీఫ్ సెక్రెటరీలకు కేంద్రం పంపింది. అయితే, తెలంగాణ కేడర్ కావాలంటూ 11 మంది అధికారులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అయితే, అధికారుల వినతిని కేంద్రం తిరస్కరించింది. అధికారులంతా సొంత రాష్ట్రంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందిన అనంతరం ఆమ్రపాలి కేంద్ర సర్వీసుల నుంచి తెలంగాణ సర్వీసుల్లో చేరారు.



## అధికారిక లాంఛనాలతో రతన్ టాటా అంత్యక్రియలు...

**తుదిశ్వాస విడిచిన రతన్ టాటా యావత్ దేశం విచారానికి గురైన వైనం**

**ఎన్సీపీఏ నుంచి వర్లి శ్మశానవాటిక వరకు ఘనంగా అంతిమయాత్ర**

## రుషితుల్యుడు మన రతన్ టాటా



2 లో

# రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల చేసిన కేంద్రం...

**ఈసారి రూ.1,78,173 కోట్ల మేర పన్నుల వాటా విడుదల చేసిన కేంద్రం**

**ఏపీకి రూ.7,211 కోట్లు... తెలంగాణకు రూ.3,745 కోట్లు విడుదల**

**అత్యధికంగా యూపీకి రూ.రూ.31,962 కోట్లు**



హైదరాబాద్,అక్టోబర్ 10(ప్రజావినికిడి: కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల చేసింది. రాష్ట్రాల అభివృద్ధి, మూల ధన వ్యయానికి ఊతమిచ్చేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయని కేంద్రం భావిస్తోంది.
రాష్ట్ర ప్రభుత్వాలకు అందించే నెలవారీ పన్నుల వాటా రూ. 89,086.50 కోట్లు కాకుండా... ఈసారి రూ. 1,78,173 కోట్ల మేర పన్నుల వాటా విడుదల చేసినట్టు కేంద్ర ప్రభుత్వం నేడు ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇందులోనే ఒక నెల ముందస్తు చెల్లింపు (అడ్వాన్స్ పేమెంట్)ను కూడా చేర్చినట్టు వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పన్నుల వాటా రూపంలో రూ. 7,211 కోట్లు దక్కనుండగా... తెలంగాణకు రూ. 3,745 కోట్లు లభించనున్నాయి. అత్యధికంగా ఉత్తరప్రదేశ్ కు రూ. 31,962 కోట్ల మేర పన్నుల వాటా కేటాయించారు. బీహార్ కు రూ. 17,921 కోట్లు, మధ్యప్రదేశ్ కు 13,987 కోట్లు, మహారాష్ట్రకు రూ. 11,255 కోట్లు, పశ్చిమ బెంగాల్ కు రూ. 13,404 కోట్లు, రాజస్థాన్ కు రూ. 10,737 కోట్లు, ఒడిశాకు రూ. 8,068 కోట్లు పన్నుల వాటా రూపేణా దక్కనున్నాయి.

# ఆదాయ సమీకరణలో లోపాలొద్దు



- వార్షి క లక్ష్యాలకు అనుగుణంగా ఆదాయ సమీకరణ చేయాలి
- ఆదాయం పెంపుపై వివిధ శాఖల అధికారులతో సిఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- కేంద్రం నుంచి రావాల్సిన వనరులపై ఆరా తీసిన సిఎం
- ఆరు గ్యారంటీలకు నిధుల కొరత రాకుండా ప్రణాళికలు

హైదరాబాద్,అక్టోబర్ 10(ప్రజావినికిడి: వార్షిక లక్ష్యాల కు అనుగుణంగా ఆదాయ సమీకరణ చేయాలని వివిధ శాఖలను అధికారులను ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి సమావేశం ఆదేశించారు. ఆదాయం పెంపునకు సంబంధించి సిఎం రేవంత్ వి విధ శాఖల అధికారులతో తన నివాసంలో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమా రి, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యా రు. ఈ సందర్భంగా తెలంగాణలో ఆదాయ స మీకరణాలకు ఉన్న అవకాశాలపై సిఎం ఆరా తీశారు. ఓ వైపు ఆదాయ మార్గాలు తగ్గుతుంటే అప్పుల భారం పెరుగుతుంటడంతో ఆదాయ వనరులను సమకూర్చుకోవడం ఎలా అన్న దా నిపై సిఎం ఈ సమీక్షలో చర్చించారు. ముఖ్యం గా ఆరు గ్యారంటీల అమలుతో పాటు ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమాల కు ఎక్కడా ఆర్థిక పరమైన ఇబ్బందులు ఏర్పడకుండా ఆదాయమార్గాలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధుల విషయంలో సిఎం ఆరా తీ శారు. కేంద్ర వద్ద నిధులు రాబట్టుకునే విషయంలో ఎక్కడైనా గ్యాప్ ఏర్పడిందా అనే అం శాన్ని కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కెసిఆర్ ప్రభుత్వం గడిచిన పదేళ్ల లో రూ. 7 లక్షల కోట్ల అప్పులు చేసింది. అప్ప టి అప్పులకు వడ్డీలు కట్టేందుకే రాష్ట్ర ఖజానాలో మెజార్టీ వాటా పోతుంది. ఈ నేపథ్యంలో సిఎం ఎప్పటికప్పుడు ఆదాయం వనరుల పెంపుపై అ ధికారులతో సమీక్ష జరుపుతున్నారు. ఈ స మీ క్ష అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మం త్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి దశదిన కర్మ కు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని హైటెక్స్ లో జరుగుతున్న ఈ కార్యక్రమానికి హాజరైన సిఎం ఈ సందర్భంగా పురుషోత్తమ్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు.

# వరదల్లో నిండా మునిగిన రైతాంగాన్ని వంచనతో మళ్లీ ముంచారు :కెటిఆర్



హైదరాబాద్,అక్టోబర్ 10(ప్రజావినికిడి: వరదల్లో నిండా మునిగిన రైతాంగాన్ని సర్కార్ వంచనతో మళ్లీ ముంచిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. రైతులకు పరిహారమా..? పరిహాసమా..? అని ఎక్స్ వేదికగా కెటిఆర్ ప్రశ్నించారు. లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటే, వేల ఎకరాలకే అరకొర సాయం చేసి చేతులు దులుపుకోవడం అన్యాయమని అన్నారు. 4. 15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పిన మాటలు, వ్యవసాయ శాఖ ఇచ్చిన నివేదిక వాస్తవం కాదా%ౄ%? అని అడిగారు. పంట నష్టం అంచనాలను తలకిందులుగా ఎందుకు మార్చేశారని, ఏకంగా 3 లక్షల 35 వేల ఎకరాలు ఎలా ఎగిరిపోయాయని విమర్శించారు. 79, 574 ఎకరాలకే కంటి తుడుపుగా పరిహారం ఇచ్చి మమ అనిపించడం దారుణమని ఆరోపించారు. అపార నష్టంతో అల్లాడుతున్న రైతులను ఆదుకునే విషయంలోనూ ఉదారంగా వ్యవహరించలేరా..? మానవత్వం ప్రదర్శించలేరా..? అని ప్రశ్నించారు. 5.20 లక్షల ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లిందని కేంద్ర బృందానికి రాష్ట్రం నివేదిక ఇచ్చింది నిజం కాదా..? ఇప్పుడు ఇంత భారీ కోతలా అంటూ కెటిఆర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. అన్నదాత ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడం ప్రభుత్వాల బాధ్యత అని, ఆ బాధ్యత నుంచి తప్పించుకోకుండా నష్టం వాటిల్లిన ప్రతి ఎకరానికి పరిహారం అందించాలని కోరారు. రుణమాఫీలో దగా జరిగింది, రైతుభరోసా జాడ పత్తా లేదు.. వరదలు ముంచెత్తి నష్టాల్లో, కష్టాల్లో కూరుకుపోయిన రైతులకు అండగా నిలవట్లేదు అంటూ ధ్వజమెత్తారు. అన్నదాతపై ఎందుకీ వివక్ష..? అని కెటిఆర్ ప్రశ్నించారు.

# ముగిసిన బతుకమ్మ వేడుకలు

**ఊరూవాడ సంబరాలతో వీడ్కోలు**

**హైదరాబాద్ సహా పట్టణాల్లో ప్రత్రేక ఏర్పాట్లు**



హైదరాబాద్,అక్టోబర్ 10(ప్రజావినికిడి:: తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగ తుది అంకానికి చేరింది. గురువారం సద్దుల బతుకమ్మతో పండగ ముగిసింది. ఊరూవాడా తొమ్మిది రోజులుగా బతుకమ్మ పండగ జోరుగా సాగుతోంది. ఆడపడుచుల రాకతో గ్రామాలు కళకళలాడుతున్నాయి. సద్దుల బతుకమ్మ వేడుకలుకు పల్లెలు మొదలు పట్టణాల వరకు ముస్తాబయ్యాయి. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా బతుకమ్మను నిర్వహించారు. సిద్దిపేట, వరగంల్ తదితర పట్టణాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రకృతి రమణీ యకతకు బతుకమ్మ నిదర్శనం. ఆశ్వయుజ మాసం శు ద్ధ పాఢ్యమి నుంచి తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను వేడుకగా జరుపుకున్నారు. రంగురంగుల పూలను త్రికోణాకృతిలో పేర్చి, అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ..ఆడి, పాడతారు. అప్పుడు మహిళలు పాడే పాటలు మనసుకు హత్తుకుంటాయి. ఏరోజు ప్రత్యేకత ఆ రోజుదే. ఇలా తొమ్మిది రోజులు ఆడిన బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేసి, నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని ఆడపడుచులంతా పంచుకున్నారు. తొమ్మిదో రోజు వేడుకగా సద్దుల బతుకమ్మను నిర్వహించి గౌరీదేవిని సాగనంపారు. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి దసరా ముందు శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరుపడం ఆనవాయితీ.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# రుషితుల్యుడు..
# మన రతన్ టాటా

భారతదేశం నిజంగానే పుణ్యదేశం... ఈ మట్టి మహిమేమో కానీ పలు సందర్భాల్లో పుణ్యపురుషులు ఉద్భవిస్తూనే ఉంటారు. మన అదృష్టం ఏమంటే రతన్ టాటా లాంటి ఓ పుణ్య పురుషుడిని మనతరంలో మనమంతా కళ్లముందు చూశాం. నమంతా ఇప్పుడు రతన్ టాటా అనే ఓ మహానుభావుడిని ప్రత్యక్షంగా చూశాం. ఆయన గురించి తెలుసుకున్నాం. ఆయన చర్యలను గమనించాం. ఆయన దేశం కోసం తపించి.. ఈ దేశ యువతకు మర్గనిర్దేశనం చేసేందుకు పడిన శ్రమను చూశాం. ఓ పారిశ్రామిక దిగ్గజంలా కాకుండా ఈ దేశాన్ని ముందుకు నడిపించే చోదకుడిలా టాటా ఎప్పుడూ ఆలోచించేవారు. ఇతర పారిశ్రామికవేత్తలకు రతన్ టాటా భిన్నం. ఆయన ఆలోచనలు భిన్నం. ఆయన నడవడి భిన్నం.



**హైదరాబాద్,అక్టోబర్ 10ప్రజావినికిడి:**

ఆడంబరాలకు ఆయన దూరం. సన్మానాలంటే పెద్దగా ఇష్టం ఉండదు. రతన్ టాటా జీవితమంతా సింప్లిసిటీకి మారు పేరు. ఆయన జీవితాన్ని పరిశీలిస్తే రామాయణంలో జనకుని పాత్ర లాంటి ఎన్నో ఉదాహరణలు దొరుకుతాయి! అలాంటి ఓ మహానుభావుడు టాటా సంస్థను దిగ్గజ సంస్థగా ప్రపంచ వ్యాపార రంగంలో తీర్చి దిద్దారు. అలాగే నిజాయితీగా వ్యాపారం చేశారు. ఉప్పు నుంచి..విమానం వరకు స్పృషించని రంగాలు లేవు. నిజంగా యువతకు ఆయన ఓ రోల్ మోడల్. ఎలా ఎదగాలో..ఎలా మసలు కోవాలో..ఎలా వ్యాపారాన్ని నిజాయితీగా విస్తరించాలో అన్నదానికి కూడా ఆయన రోల్ మాడల్. తన వ్యాపారం కోసం ఏనాడూ రాజకీయ నేతల చుట్టూ తిరిగిన సందర్భాలు లేవు. ఆయన చుట్టే రాజకీయ నేతలు తిరిగి..తమ రాష్ట్రాల్లో వ్యాపారాన్ని పెట్టాలని అర్థించేవారు. రతన్ టాటా మరణంతో భారత దేశ పారిశ్రామిక చరిత్రలో ఒక శకం ముగిసింది! జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య యవనికపై తనదైన ముద్ర వేసిన పారిశ్రామిక వేత్త, చైర్మన్ ఎమెరిటస్ ఆఫ్ టాటా సన్స్.. రతన్ నావల్ టాటా (86) ఇక లేరు అన్న విషయం నిజంగానే జీర్ణించుకోలేని వార్త. దేశం కోసం తపించిన ఓ తపస్వి నింగికేగాడు. తన జ్ఞాపకాలను , తన వ్యాపార సామ్రాజ్యాన్ని మనకు వదిలేసి కనిపించని లోకాలకు చేరుకున్నాడు. ఎంతటి పుణ్యం చేసుకుంటే తప్ప ఇంత గొప్ప జన్మ దక్కదు. వంటగదిలో వాడే ఉప్పు నుంచి.. ఆకాశంలో ఎగిరే విమానాల దాకా.. ఎన్నెన్నో ఉత్పత్తులు, సేవలతో భారతీయుల నిత్యజీవితంలో భాగమైన టాటా సామ్రాజ్యాన్ని రెండు దశాబ్దాలపాటు నడిపించిన ఆ పారిశ్రామిక దిగ్గజం.. మరలిరాని లోకాలకు తరలిపోయారు! అత్యంత నిరాడంబరంగా జీవించిన రతన్ టాటా అవివాహితుడు. ముంబయిలోని అత్యంత చిన్న ఇంట్లో ఆయన నివసించేవారు. తన టాటా సెడాన్ కారును ఆయనే నడిపేవారు. ప్రైవసీని ఎక్కువగా ఇష్టపడేవారు. మీడియా ప్రచారానికి దూరంగా ఉండేవారు. తనతోపాటు పుస్తకాలను, సీడీలను, పెంపుడు కుక్కలను ఉంచుకునేవారు. రతన్ టాటా సేవాగుణంలో అత్యున్నతుడు. 1970లలోనే ఆయన సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. ఆగాఖాన్ ఆసుపత్రి, వైద్య కళాశాలకు శ్రీకారం చుట్టారు. 1991లో ఆయన టాటా సన్స్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాక, టాటా గ్రూప్ సేవా కార్యక్రమాలు కొత్త రూపును సంతరించుకున్నాయి. టాటా ట్రస్టులను మరింతగా విస్తరించారు. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌ను స్థాపించారు. విద్యా రంగానికి మరింత ప్రోత్సాహమిచ్చారు. దేశంలోని అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యానికి అధినేత రతన్‌టాటా. కానీ, ఆయన ఎంతో వినయంగా ఉంటారు. ప్రచారాలకు, ఆర్భాటాలకు దూరంగా.. సాధారణ జీవనశైలితో ఉండటానికి ఇష్టపడతారు. రతన్ టాటా నాయకత్వంలో.. టాటా గ్రూప్ ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది, జాగ్వార్, ల్యాండ్ రోవర్, కోరస్ స్టీల్ వంటి పెద్ద పెద్ద కంపెనీలను కొనుగోలు చేసింది. ఆయన టాటా కంపెనీని బహుళజాతి కంపెనీగా మార్చారు. సంస్థ విలువను నిలుపుకుంటూనే టాటా గ్రూప్‌ను ప్రపంచ బ్రాండ్‌గా మార్చారు. రతన్ టాటా దాతృత్వానికి పెట్టింది పేరు. టాటా గ్రూప్ సంపదలో అధిక భాగం టాటా ట్రస్ట్‌ల ద్వారా ధార్మిక కార్యక్రమాలకు కేటాయించేవారు. ఆయన ఎల్లప్పుడూ నైతిక వ్యాపార పద్ధతులను పాటిస్తూ.. సామాజిక బాధ్యత తీసుకోవాలని చెబుతుంటారు. రతన్ టాటా ఎప్పుడూ వినూత్నంగా ఆలోచించేవారు. ఆయన తీసుకున్న ఎన్నో సాహసోపేత నిర్ణయాలు సంస్థను ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడ్డాయి. ప్రపంచంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలలో రతన్ టాటా ఒకరు. అయితే ఆయన చెప్పుకో దగ్గ వ్యాపార దిగ్గజాలతో కలసి ఎక్కడా కనిపించే వారు కాదు. ఉప్పు నుంచి ఉక్కు వరకు టాటాలు ప్రవేశించని రంగమే లేదు. ఏ వ్యాపారమైనా నాణ్యతే, నమ్మకమే లక్ష్యంగా అంచెలంచెలుగా ఎదిగిన టాటా గ్రూప్ ప్రస్థానంలో రతన్ టాటా కృషి అసామన్యమైనది. ఆయన దగ్గరుండి వ్యవపారాన్ని నమ్మంతో ముందుకు నడిపించారు. టాటా ఉత్పత్తి అంటే నమ్మకం అన్న భావన కలిగించారు. అది భారతీయుల్లో విడదీయరాని బంధంగా మారింది. అత్యంత సాధారణ జీవితం గడుపుతూనే 6 ఖండాల్లోని వందదేశాల్లో టాటా గ్రూపునకు చెందిన 30 కంపెనీలకు ఆయన నేతృత్వం వహించారు. నిత్య మార్గదర్శ కుడిగా, దాతృత్వశీలిగా, మానవతావాదిగా నిలిచిన రతన్ టాటా.. ప్రపంచంలోనే దిగ్గజ వ్యాపారవేత్తల్లో ఒకరిగా ఎదిగారు. రతన్ టాటా ఎప్పుడూ లాభాల కంటే చిత్తశుద్ధికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవారు. ఆయన ఎంతో వినయంగా ఉంటారు. ప్రచారాలకు, ఆర్భాటాలకు దూరంగా.. సాధారణ జీవనశైలితో ఉండటానికి ఇష్ట పడతారు. రతన్ టాటాకు ఉన్న ఈ ప్రత్యేక లక్షణాలే ఆయనను కార్పొరేట్ టైటాన్‌గా నిలబెట్టాయి. కార్ల రంగంలో దిగ్గజ కంపెనీగా నిలబెట్టినా.. సామాన్యులకు కారును అందుబాటులోకి తీసుకుని రావాలని తపించారు. ఆయన తపనలోంచి వచ్చిందే నానో కారు. కేవలం లక్షకే నానో కారును మార్కెట్లో ప్రవేశ పెట్టారు. అలా రతన్ టాటా 2009లో సామాన్యుల కోసం రూ. లక్షకే నానో పేరుతో చీపెస్ట్ కారును మార్కెట్లోకి తీసుకొచ్చారు. ప్రజలపట్ల ఉన్న ప్రేమకు ఇది నిదర్శనంగా చూడాలి. ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన గొప్పతనం అంతాఇంతాకాదు. ఆయన మన నేలపై నడయాడిన ఓ రుషితుల్యుడు.

## ముంబయిలో అధికారిక లాంఛనాలతో రతన్ టాటా అంత్యక్రియలు...

భారతదేశ వ్యాపార, పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చివేసిన ప్రముఖుల్లో రతన్ టాటా ఒకరు. అందుకే రతన్ టాటా మృతితో యావత్ దేశం విచారంలో మునిగిపోయింది. ఆయన అంత్యక్రియలు ఈ సాయంత్రం ముంబయిలోని వర్లి శ్మశాన వాటికలో సకల ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించారు. మహారాష్ట్ర పోలీసులు తుపాకులతో గౌరవ వందనం సమర్పించారు. పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా అంత్యక్రియలకు కేంద్ర ప్రభుత్వం తరఫున హోంమంత్రి అమిత్ షా హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో రాజకీయ, వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులు రతన్ టాటాకు కడసారి నివాళులు అర్పించారు. ముంబయిలోని ఎన్సీపీఏ నుంచి వర్లి శ్మశాన వాటిక వరకు ఈ సాయంత్రం ఆయన అంతిమయాత్ర ఘనంగా సాగింది.









## ఆధునిక భారత పారిశ్రామిక పితామహుడు

### రాష్ట్రపతి, ప్రధాని నివాళి..



భారత ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా మృతితో దేశవ్యాప్తంగా అనేక మంది సంతాపం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ సహా దేశంలోని పలువురు పారిశ్రామిక ప్రముఖులు తమ సంతాపాన్ని తెలియజేశారు. పద్మవిభూషణ్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత రతన్ టాటా మరణంతో భారతదేశ కార్పొరేట్ అభివృద్ధికి దేశ నిర్మాణం, శ్రేష్ఠతను మిళితం చేసిన ఐకాన్‌ను కోల్పోయిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

## దయగల అసాధారణ వ్యక్తి

### ప్రధాని నరేంద్రమోదీ



రతన్ టాటా దూరదృష్టి గల వ్యాపార నాయకుడని, దయగల అసాధారణ వ్యక్తి అని ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. దేశంలో ప్రతిష్ఠాత్మకమైన వ్యాపార సంస్థల్లో ఒకదానికి స్థిరమైన నాయకత్వా న్ని అందించారని పేర్కొన్నారు. విద్య, ఆరోగ్య సంరక్షణ, పారిశుధ్యం, జంతు సంరక్షణ వంటి అనేక అంశాలకు మద్దతు ఇవ్వడంలో ముందున్నారని తెలిపారు.

## ఆయన విజన్.. ముందు తరాలకు మార్గదర్శకం

### రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేత



రతన్ టాటా మృతిపై ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సంతాపం వ్యక్తం చేశారు. రతన్ టాటా విజన్ ఉన్న వ్యక్తి అని రాహుల్ అన్నారు. ఆయన వ్యాపారం, దాతృత్వం రెండింటిలోనూ చెరగని ముద్ర వేశారన్నారు. ఆ నేపథ్యంలో ఆయన కుటుంబానికి, టాటా గ్రూప్‌కు సానుభూతి తెలియజేశారు.


## దేశానికి తీరని లోటు : సీఎం రేవంత్ రెడ్డి



ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్ టాటా మరణంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈరోజు దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందన్నారు. ఆయన నిష్క్రమణ పారిశ్రామిక రంగానికే కాకుండా యావత్ దేశానికి తీరని లోటు అన్నారు. రతన్ టాటా వ్యాపార రంగంలో నిబద్ధతకు, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తిగానే కాకుండా దాతృత్వానికి ప్రతీక అని ముఖ్యమంత్రి కొనియాడారు.

## జాతి నిర్మాణంలో రతన్ టాటా సేవలు అపూర్వం

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



రతన్ టాటా మరణంతో సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొందరు మాత్రమే తమ అడుగుజాడలు వెళుతూ వెళుతూ ఈ భూమిపై వదిలి వెళతారని, తమ దూరదృష్టి, సమగ్రతలతో రతన్ టాటా అదే చేశారని అన్నారు. మనం కేవలం ఒక గొప్ప వ్యాపారవేత్తనే కాదు.. గొప్ప మానవతావాదిని కోల్పోయామని, కేవలం పారిశ్రామిక వారసత్వంలోనే కాకుండా ఆయన అందరి హృదయాలను స్పృశించి వెళ్ళారన్నారు.

## ప్రతీ తరానికి ఆదర్శప్రాయుడు

### ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



రతన్ టాటా మరణం దేశానికి తీరని లోటు అని జనసేనాని, ఉప ముఖ్యమంత్రి పవన్ అన్నారు. దాతృత్వంతో పాటు దేశానికి ఆయన చేసిన సేవలను ప్రశంసించారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా సంతాపం తెలియజేస్తూ పోస్టు పెట్టారు.


# గంగానగర్ లో ఘనంగా బతుకమ్మ సంబురాలు..



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
అంబర్ పేట్ నియోజకవర్గం గోల్నాక డివిజన్ గంగానగర్ జిందా తిలిస్ మాత్ సమీపంలో మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. చిన్నారులు,పెద్దలు కలిసి ఆటపాటలు, డీజేల పాటలతో సందడి చేశారు.ఈ సందర్భంగా మహిళ నాయకురాళ్ళు సురుగు పార్వతమ్మ, సబితా,వరలక్ష్మి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అంటేనే మహిళలకు ఒక సంబురమైన పండుగ అని అన్నారు. అంతేకాకుండా ఆడపడుచులు మహాలక్ష్మి లాగా ముస్తాబై ఆటలు ఆడడం ఎంతో సంతోషదాయకంగా ఉంటుందన్నారు.ప్రతి సంవత్సరం తమ వీధిలో బతుకమ్మ ఆటలు ఆడుకోవడం ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు.తమ కూతుర్లు అత్తగారి ఇంటి నుండి ఇక్కడకు విచ్చేసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని సంబురాలు చేయడం హర్శించ దగ్గ విషయమన్నారు.ప్రతి ఒక్కరికి గౌరమ్మ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు.ఈకార్యక్రమంలో సువేర,సంధ్య, బాల్మని,పద్మ, ప్రసమ్య,ప్రవళి,రవళి, మనీషా తదితరులు పాల్గొన్నారు.

# నలమాద పురుషోత్తం రెడ్డి పెద్దకర్మ...

## పాల్గొన్న అచ్యుత రమేష్ బాబు,కాటూరి రమేష్..



ప్రజావినికిడి, (జూబ్లీహిల్స్):అక్టోబర్ 10: రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి, మాజీ పీసీసీ అధ్యక్షులు ఉత్తం కుమార్ రెడ్డి తండ్రి నలమాధ పురుషోత్తం రెడ్డి గత నెల సెప్టెంబర్ 29వ తేదీ పరమపదించిన విషయం తెలిసిందే. వారి పెద్దకర్మ లో పాల్గొని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించడం జరిగింది. అదేవిధంగా వారి తనయుడు మంత్రి నలమాద ఉత్తం కుమార్ రెడ్డిని వారు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో దళిత విభాగం సీనియర్ వైస్ చైర్మన్ అచ్యుత రమేష్ బాబు,కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేష్,గడ్డి అన్నారం మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ బి.మహేంద్ర, గుంజ ఆంజనేయులు, బండి మధుసూదన్, తదితరులు నాయకులు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేయడం జరిగింది.

# మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ సహకార శాఖ మార్కెట్ యార్డ్ నూతనంగా ఎన్నికైన వారికీ హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి...



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
వ్యవసాయ అలాగే సహకార శాఖ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ యార్డ్ కమిటీ నూతనంగా ఎన్నికైన సందర్బంగా వ్యవసాయ,సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి శుభాకాంక్షలు తెలియజేస్తూ నూతనంగా ఎన్నికైన కమిటీ బొమ్మలపల్లి నర్సింహులు (చైర్మన్ ), తున్కి బిక్షపతి (డైరెక్టర్ )గాదె వినోద్ (డైరెక్టర్ )ఈగ శ్వేతా (డైరెక్టర్ )కు శాలువాతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, రజాక్,ముక్కు రామారావు,బాల నర్సింహులు,వెంకట్ రెడ్డి,యూసఫ్,మల్లేష్, నర్సింహులు,భాను చందర్,రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసత్యనారాయణ కథ పూజలో పాల్గొన్న డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు...



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ మూడో డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ మహిళా నాయకురాలు లలిత రెడ్డి నివాసం లో జరిగిన శ్రీ సత్యనారాయణ కథకు ముఖ్య అతిథులుగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ జ్యోతి నర్సిమ రెడ్డి, నాయకులు సాంబశివరెడ్డి,జశ్వంత్ రెడ్డి, మహిళా నాయకురాలు కృష్ణమంజరి, తదితరులు పాల్గొన్నారు.




# అంబర్ పేట మున్సిపల్ ప్లే గ్రౌండ్ లో అట్టహాసంగా బతుకమ్మ సంబరం...

## పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి... ఉర్రూతలూగించిన వందేమాతరం శ్రీనివాస్ మంగ్లీ...



**(అంబర్ పేట్) అక్టోబర్ 10:**
అంబర్ పేట్ మున్సిపల్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ 2024 సంబరాలలో అధిక సంఖ్యలో అంబర్ పేట్ ఆడపడుచులు పాల్గొన్నారు.కేంద్ర మంత్రివర్యులు జి.కిషన్ రెడ్డి నేతృత్వంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంగీత దర్శకుడు,ప్లే బ్యాక్ సింగర్ వందేమాతరం శ్రీనివాస్ బతుకమ్మ పాటలకు ఆజ్యం పోయగా పోసినటువంటి ఫోక్ సింగర్ కుమారి మంగ్లీ పాటలకు ఆడపడుచులు జేజేలు కొట్టారు.పుష్ప ఫేమ్ సింగర్ కుమారి ఇంద్రావతి,ప్రముఖ హీరోయిన్ కావ్య, థాపర్ లూ పాలుపంచుకొని సందడి చేసి ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్,హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు, సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గ కో కన్వీనర్ ఎడెల్లి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ నియోజకవర్గంలోని వెంకమ్మ గూడ లో 8 వ రోజు శ్రీ దుర్గమాత అమ్మవారిని దర్శించుకున్న పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి..



ప్రజావినికిడి,(షాద్ నగర్): షాద్ నగర్ నియోజకవర్గంలోని వెంకమ్మ గూడ లో దేవి నవరాత్రులలో భాగంగా 8వ,రోజు శ్రీ దుర్గా మాత దేవి రూపంలో దర్శనమిచ్చిన దుర్గమాత అమ్మవారిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి దర్శించుకొని తీర్థ ప్రసాధాలు స్వీకరించడం జరిగింది అలాగే దుర్గా మాత మండపం దగ్గర బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు వారితో పాటు బిజెపి సీనియర్ నాయకులు చేగు సుధాకర్, అత్తాపూర్ మహేందర్ రెడ్డి కమిటీ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన ఆర్చి సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్..





ప్రజావినికిడి,(ఎల్బీనగర్):ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని హస్తినపురం డివిజన్ పరిధిలోని సాయి ప్రకాష్ నగర్ కాలనీ యొక్క నూతన ఆర్చి అలాగే సీ.సీ.రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు సత్యంచారి,నాయకులు రవిముదిరాజ్,చీర శ్రీనివాస్,సదానంద్ రెడ్డి మరియు కాలనీవాసులు రాఘవేంద్ర,రామకృష్ణ,ప్రవీణ్ కుమార్,రాజశేఖర్ రావు,నరోత్తంగుప్తా పలువురు నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.


# వల్లభపూర్ గ్రామంలో దేవి నవరాత్రుల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం



ప్రజావినికిడి,(వల్లభపూర్):
గురువారం రోజు వల్లభపూర్ గ్రామంలో దేవి నవరాత్రుల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమంకి సహకరించిన దాత జూపల్లి యాదగిరి రావు,రామారావు వల్లభపూర్ గ్రామ పెద్దలు చిన్నలు అమ్మలు అక్కలు అందరూ కలిసి ఎన్నడూ లేని విధంగా దుర్గా అమ్మవారికి ఒడిబియ్యం అలాగే పూజలు అన్నదాన కార్యక్రమం మహా రసవత్రంగా జరిగింది ఇటి కార్యక్రమానికి గ్రామ పెద్దలు యూత్ దుర్గామాత దుర్గామాత కమిటీ కలిసి వర్షం వచ్చినా లెక్కచేయకుండా మహానధన కార్యక్రమానికి సహకరించిన వారికి పేరుపేరునా వారి వారి కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నాము అని అన్నారు.

# తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి..

## ఎస్.ఎం.హుస్సేని



ప్రజావినికిడి, (నాంపల్లి):
టీఎన్జీవిఎస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎమ్.హుస్సేని (ముజీబ్) పవిత్రమైన మక్కా,మదీనాలో ఉమ్రా చేయడానికి కుటుంబ సభ్యులతో కలసి వెళ్లారు. పవిత్రమైన కాబా ప్రార్ధన స్థలంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులు, టీఎన్జీయూస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, కేంద్ర సంఘం ముఖ్య నాయకులు,ప్రాథమిక సభ్యులు,33 జిల్లా సభ్యులు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని యావత్ భారత దేశంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెంది అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని మనసారా కోరుకున్నానని ఈ సందర్భంగా తెలిపారు.

# డివిజన్ లోని అమ్మవారి మండపాలను దర్శించుకున్న కార్పొరేటర్.



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అంబర్ పేట్ డివిజన్ లో అమ్మవారి విగ్రహాలను నెలకొల్పిన మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకున్న అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్.ఈ సందర్భంగా కార్పొరేటర్ చెన్నారెడ్డి నగర్,బాపు నగర్, ప్రేమ్ నగర్,నరేంద్ర నగర్,పటేల్ నగర్, అమ్మవారి విగ్రహాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు,స్థానిక బస్తి ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు

# కుత్బులాపూర్ లో ఘనంగా బతుకమ్మ పండుగ.. సంబరాలు...



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బతుకమ్మ పండుగ సందర్బంగా 132 డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామం లో నార్లకంటి మణికంఠ ఆధ్వర్యంలో నిర్వహించినబత్కుమ్మ ఉత్సవాలలో ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నార్లకంటి దుర్గయ్య,కేకేసి వైస్ చైర్మన్ అంజలి యాదవ్,డివిజన్ కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంగాజులరామారం డివిజన్ పరిధిలో సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల బదిలీల పై వెళ్లిన తహసిల్దార్, డిప్యూటీ తాసిల్దార్ ల పూర్వ జిల్లాలకు బదిలీలు..

**ఉత్తర్వులు జారీ...**
**మాట నిలబెట్టుకున్న మంత్రి పొంగులేటి...**
**హర్షం వెలిబుచ్చిన ఎంప్లాయిస్ జేఏసీ...**
**తహసిల్దార్ ల అసోసియేషన్...**



ప్రజావినికిడి,(హైదరాబాద్): అక్టోబర్ 10,గత అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా,విధి నిర్వహణలో భాగంగా బదిలీపై వెళ్లిన తహసిల్దార్ లను, నాయబ్ తహసిల్దార్ లను తిరిగి పూర్వ జిల్లాలకు బదిలీ చేస్తూ సిసిఎల్ఏ గురువారం ఉత్తర్వులను జారీ చేసింది.ఈ సందర్భంగా బదిలీలకు సంబంధించిన విధివిధానాలను సీసీఎల్ఏ ఆ ఉత్తర్వు లో పేర్కొంది.అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల లో ఇతర జిల్లాలకు బదిలీ అయి అదే జిల్లాలలో గత పది నెలలుగా పనిచేస్తూ,పూర్వ జిల్లాలకు వెళ్ళదలచిన తహసిల్దార్లకు ఫార్మేట్- 1, నాయబ్ తహసిల్దార్లకు ఫార్మట్ -2 ల ను ఆ ఉత్తర్వులో పొందుపరిచారు. అసెంబ్లీ,లోక్ సభ ఎన్నికల ముందు పనిచేసి,తిరిగి పూర్వ జిల్లాలకు వెళ్ళదలచిన తహసిల్దార్లు,నాయబ్ తహసిల్దార్లు ఫార్మట్ - 1,నాయబ్ తహసిల్దారర్లు ఫార్మట్ -2 లను విధిగా నింపి, బదిలీ ఉత్తర్వులు జారీ అయిన తేదీ నుంచి (10.10.2024) మూడు పని దినాల లోపు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సీసీఎల్ ఎ ఆదేశించింది.మాట నిలుపుకున్న మంత్రి పొంగులేటి ఇదిలా ఉండగా గత ఆదివారం షామీర్పేట్ లోని నల్సార్ లా యూనివర్సిటీలో తహసిల్దార్ లు, నాయబ్ తాసిల్దార్ ల ముఖాముఖి సమావేశం రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో జరిగిన విషయం తెలిసిందే.ఆ సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లతో కూడిన ప్రతినిధి బృందం, తెలంగాణ తహసిల్దార్ల అసోసియేషన్ ఇతర తహసిల్దార్ లు పలువురు బదిలీల గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే.వారి విజ్ఞాపన మేరకు అప్పటికప్పుడే బదిలీల పై మంత్రి పొంగులేటి హామీ ఇవ్వడం,సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ కు ఆదేశాలు జారీ చేయడం,ఆ మేరకు ప్రభుత్వము గురువారం బదిలీల కు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేయటం జరిగిపోయింది. హర్షం వెలుగు వచ్చిన తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ మరియు తహసీల్దార్ల అసోసియేషన్ ఇదిలా ఉండగా తహసిల్దార్లు,నాయబ్ తహసిల్దార్ల అంతర్రాష్ట్ర బదిలీల కు ప్రభుత్వం పచ్చ జెండా ఊపడంతో తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి రాష్ట్ర నాయకులు కె.రామకృష్ణ, తెలంగాణ తహసిల్దార్ ల అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.రాములు,ప్రధాన కార్యదర్శి రమేష్ పాక లు వేరువేరు ప్రకటనల్లో హర్షం వెలిబుచ్చారు.ఇటీవల శామీర్పేట్ లోని నల్సర్ లా యూనివర్సిటీలో తహసిల్దార్లు, నాయబ్ తాసిల్దార్ల తో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో జరిగిన ముఖాముఖి రాష్ట్ర వ్యాప్త సదస్సులో ఇచ్చిన హామీ మేరకు బదిలీల ఉత్తర్వు ఆదేశాలు జారీచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అదేవిధంగా ఉత్తర్వులు ఇచ్చిన సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ కు ధన్యవాదాలు తెలియజేశారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన విషయంలో ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి మంచి అవగాహనతో సమన్వయ పరుస్తున్నారని, అదేవిధంగా మిగతా డిమాండ్లను కూడా అతి త్వరలో పరిష్కరిస్తారన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.దసరా కానుకగా బదిలీల ప్రక్రియ జరిగిందన్న ఆనందాన్ని ఈ సందర్భంగా జేఏసీ మరియు తహసిల్దార్ల అసోసియేషన్ పేర్కొంది.

# తహశీల్దార్ల బదిలీలకు గ్రీన్ సిగ్నల్..

**ఫలించిన టీజీటీఏ కృషి..**



ప్రజావినికిడి,(హైదరాబాద్): తహశీల్దార్ల ఎన్నికల బదిలీలకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది.ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహశీల్దార్లు సొంత జిల్లాలకు తిరిగిపోయే విధంగా అవకాశం కల్పిచాలని తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ (టీజీటీఏ) మొదటి నుంచి చేస్తున్న కృషి ఫలించింది.ఇప్పటికే ఇదే విషయమై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి, సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ ను పలు మార్లు టీజీటీఏ నేతలు కలిసి ఎన్నికల బదిలీలపై వినతిపత్రాలను ఇచ్చిన విషయం తెలిసిందే.ఇటీవల రెవెన్యూ మంత్రితో జరిగిన ముఖాముఖి సమయంలోనూ ఇదే విషయాన్ని టీజీటీఏ బలంగా చెప్పడం జరిగింది.ఎట్టకేలకు బదిలీలకు సంబంధించిన ఐచ్ఛికాలను ఇచ్చుకోవాల్సిందిగా తహశీల్దార్లకు అవకాశం ఇస్తూ ఈమేరకు సీసీఎల్ఏ ఆదేశాలను జారీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల టీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రాములు, మహిళా అధ్యక్షురాలు పి.రాధ,ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, సెక్రటరీ జనరల్ పూల్‌సింగ్ చౌహాన్ రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్‌రెడ్డి ని మరియు నవీన్ మిట్టల్ ను ధన్యవాదాలు తెలిపారు.

**అందరికీ అవకాశం కల్పించేందుకు కృషి: టీజీటీఏ**

అర్హత,ఆసక్తి అలాగే అవకాశం ఉన్న ప్రతి తహశీల్దార్‌కు బదిలీకి అవకాశం కల్పించాలని టీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రాములు,ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, సెక్రటరీ జనరల్ పూల్‌సింగ్ చౌహాన్ కోరారు.ఎన్నికల బదిలీల విషయంలో ఇప్పటికే కొంత జాప్యం జరిగిందన్నారు. ఎలాంటి షరతులు లేకుండా ఎన్నికల సమయంలో బదిలీ అయిన ప్రతి తహశీల్దార్‌కు సొంత జిల్లాలకు వెళ్లె విధంగా అవకాశం కల్పించాలన్నారు.ప్రతి ఒక తహశీల్దార్‌కు బదిలీ అవకాశం కల్పించేందుకు టీజీటీఏ కృషి చేస్తుందన్నారు. ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

# సభ్యత్వ నమోదును వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకుందాం..

**కష్టపడ్డ వారికే పార్టీ పదవులు..**
**సభ్యత్వ నమోదు అభియాన్ జిల్లా సహ ఇంచార్జి కట్టా సుధాకర్..**








ప్రజావినికిడి,(షాద్ నగర్):
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో కందూరి మనోహర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా సభ్యత్వ నమోదు అభియాన్ సహ ఇంచార్జి కట్టా సుధాకర్ రెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్యకర్తలు,నాయకులు సమన్వయంతో పార్టీ నిర్దేశించిన సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని చేరుకోవాలని, అన్ని బూత్ లలో 200కు పైగా సభ్యత్వాలను చేయాలని సూచించారు.ఈనెల 13,14,15 తేదీలలో మూడు రోజులు అన్ని బూత్ లలో ఇంటింటికి తిరిగి సభ్యత్వాలు చేయాలని,కష్టపడ్డ వారికి మాత్రమే పార్టీలో పదవులు వరిస్తాయని,క్రియాశీల సభ్యులు ప్రతి ఒక్కరు 100 సభ్యత్వం తప్పనిసరిగా పూర్తి చేయాలని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సభ్యత్వం కీలకం కానుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇన్చార్జ్ అందే బాబయ్య,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చండి మహేందర్ రెడ్డి,రాష్ట్ర చేనేత సెల్ కన్వీనర్ మచ్చ సుధాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు కమ్మరి భూపాల చారి, యువమోర్చా ప్యాట అశోక్,ఎస్సీమోర్చా ఎంకనోల్ల వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిట్టెం లక్ష్మీకాంత రెడ్డి,బోయ శంకర్,బావన్ల మాణిక్యం,ఇస్నాతి శ్రీనివాస్,సుధాకర్ అప్పా, మండలాధ్యక్షులు రఘురాం,రమేష్, మండల కన్వీనర్లు, కో-కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# అప్పారెడ్డి గూడ,వీర్లపల్లి లో దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు చేసిన నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్..



ప్రజావినికిడి,(నందిగామ):
అమ్మవు నీవే అఖిల జగాలకు అమ్మలగన్న అమ్మవు నీవే ఆదిపరాశక్తి నీవే అని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.నందిగామ మండలంలోని అప్పారెడ్డి గూడ,వీర్లపల్లి లో గ్రామాలలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపాలను ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సందర్శించి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అప్పరెడ్డిగూడ మాజీ సర్పంచ్ జెకే నర్సింలు, కొత్తూరు మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్,చేగుర్ పిఎసిఎస్ చైర్మన్ గొల్లపల్లి అశోక్, నర్సపగూడ మాజీ సర్పంచ్ అశోక్,వీర్లపల్లి మాజీ ఎంపిటిసి కట్న లత శ్రీశైలం,పార్టీ ప్రెసిడెంట్ రజినీకాంత్, దివిటి నర్సిములు,మాజీ వార్డ్ మెంబెర్స్,బిఆర్ఎస్ నాయకులు,యువకులు,యూత్ సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# షాద్ నగర్ పట్టణంలోని 9వార్డు లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
హాజిపల్లిలో రోడ్డు విజయనగర్ కాలనీలో కాలనీవాసులు మహిళలుఆటపాటలతో బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైన ఈ బతుకమ్మ ఆడపడుచులకు ఎంతో ఇష్టమైన సద్దుల బతుకమ్మ ను రంగురంగుల పూలతో బతుకమ్మను తయారుచేసి ప్రతి గల్లీలో వెళ్లిరా గౌరమ్మ పోయిరా గౌరమ్మ చల్లంగా చూడు మా తల్లి అంటూ మహిళా లు బతుకమ్మ చుట్టూ ఆటపాటలతో సంబరాలు చేస్తూ ఎంతో ఆనందంగా సద్దుల బతుకమ్మను ఎంతో ఘనంగా జరుపుకున్నారు.ఈ బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నవారు. సరస్వతి,సుమలత, స్వర్ణలత, రజిత,మౌనిక అద్వైత,లక్ష్మి పాల్గొన్నారు.



వెళ్ళిరా బతుకమ్మ
మమ్మల్ని చల్లంగా చూడవమ్మా..

# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ..

**చౌదర్ గూడ లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు... సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మల్చలం లింగమయ్య..**





ప్రజావినికిడి, (శంషాబాద్):
సంస్కృతి సంప్రదాయాలకి ప్రతీకగా తెలంగాణలో బతుకమ్మ పండుగ నిలుస్తుందని మల్చలం లింగమయ్య అన్నారు. గురువారం చౌదర్ గూడలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబరాల్లో మల్చలం లింగమయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,చౌదర్ గూడ ప్రజలకు ముందుగా బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.బతుకమ్మ పండుగ మహిళలకి ప్రత్యేకమని, ప్రకృతిలో లభించే పూలను సేకరించి అందంగా బతుకమ్మ పేర్చి పూజిస్తారని అన్నారు. చిన్న పెద్దలందరు తొమ్మిది రోజులు పాటు పాటలు పాడుకుంటూ బతుకమ్మ ఆడుకుంటూ చెరువులు నిమజ్జనం చేస్తారు.బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తెలంగాణ సాంస్కృతి సారధి కళాకారులు పాడే పాటలకి మహిళా సిబ్బంది బతుకమ్మ సంబరాలు అంబారాన్ని అంటేలా ఆడారు.ఈ కార్యక్రమంలో చౌదర్ గూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్చలం దేవేందర్ చౌదర్ గూడ గ్రామస్తులు ఆడబిడ్డలు తదితరులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకున్న..

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,కౌశిక్ రెడ్డి

**సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన.. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి..**





ప్రజానికిడి, (మహేశ్వరం):అక్టోబర్ 10,మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్కే పురం గ్రీన్ హిల్స్ కాలనీలో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారిని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,కౌశిక్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.
మాజీ మంత్రి మాట్లాడుతూ,దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా దుర్గామాత అవతారంలో అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని,తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు. ఆడపడుచులు అందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం లో యువనాయకులు కౌశిక్ రెడ్డి కన్నబాబ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# ఫెర్టీ 9 బంజారాహిల్స్ లో కొత్త కేంద్రంతో దశాబ్దాల వారసత్వాన్ని విస్తరించింది...




ప్రజావినికిడి,(హైదరాబాద్):
బంజర హిల్స్ ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ తలుపులు తెరిచింది, హైదరాబాద్లో తన ఉనికిని బలోపేతం చేసింది ఆంధ్రప్రదేశ్ అలాగే తెలంగాణ అంతటా పునరుత్పత్తి ఆరోగ్యంలో అగ్రగామిగా దాని ఖ్యాతిని బలోపేతం చేసింది. గత 10 సంవత్సరాలుగా ఫెర్టి9, ఫెర్టిలిటీ కేర్లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న అలాగే అత్యంత విశ్వసనీయమైన పేరుగా గుర్తింపు పొందింది,ఇది వ్యక్తిగతీకరించిన సంరక్షణ అలాగే సాంకేతికత యొక్క మార్గదర్శక వినియోగానికి ప్రసిద్ధి చెందింది.తెలంగాణలో గత కొన్ని దశాబ్దాలుగా అనేక కారణాల ప్రభావంతో సంతానోత్పత్తి రేటు గణనీయంగా తగ్గింది. వీటిలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు, ఆలస్య వివాహాలు,మహిళా శ్రామికశక్తి పెరుగుదల, ఉన్నత విద్యా స్థాయిలు అలాగే జీవనశైలి మార్పులు వంటి అనేక కారణాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో సంతానోత్పత్తి రేటు 1992-93లో 2.6 నుండి ఇటీవలి సంవత్సరాలలో 1.8కి పడిపోయింది. ఈ క్షీణత వృద్ధాప్య జనాభా అలాగే పెరిగిన ఆరోగ్య సంరక్షణ ఖర్చులతో సహా దీర్ఘకాలిక సవాళ్లకు దారితీయవచ్చు.

ఫెర్టి9 య్నొక్క మొత్తం 11 కేంద్రాల నెట్వర్క్లో దాదాపు 12000 విజయవంతమైన గర్భాలు అలాగే 60% స్థిరమైన విజయవంతమైన రేటుతో, ఫెర్టీ9 ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా అంతటా కుటుంబాలకు ఆనందాన్ని అందిస్తోంది. బంజారాహిల్స్ లోని సరికొత్త అత్యాధునిక సదుపాయం హైదరాబాద్లో ఈ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళుతుంది, నగరంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రదేశాలలో ప్రపంచ స్థాయి సేవలను అందిస్తుంది. ఈ సందర్భంగా, ఫ్రెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ బంజారాహిల్స్లోని ఐవీఎఫ్ కన్సల్టెంట్ డాక్టర్ ప్రాచీ కులకర్ణి మాట్లాడుతూ, "ఫెర్టీ9లో,ప్రతి వ్యక్తి యొక్క ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా భద్రత మరియు సంరక్షణతో సరసమైన, అధిక-నాణ్యత సంతానోత్పత్తి చికిత్సలను అందించడం మా లక్ష్యం.ప్రతి రోగికి వారి ప్రయాణంలో మద్దతు ఉన్నట్లుగా భావించి, తాదాత్మ్యంతో ఫలితాలను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. బంజారా హిల్స్ కొత్త కేంద్రం ఈ వాగ్దానాలను నిలబెట్టి, మా రోగులందరికీ పారదర్శకమైన ధరలను మరియు నిరంతర సహాయాన్ని అందజేస్తుంది."మేము బంజారా హిల్స్ సెంటర్తో మా ఉనికిని విస్తరింపజేసినప్పుడు, అచంచలమైన కరుణ, నైపుణ్యం మరియు భద్రతపై దృష్టి కేంద్రీకరించే అత్యాధునిక సంతానోత్పత్తి చికిత్సలను అందించడంలో ఫెర్టీ9 తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. మా లక్ష్యం కేవలం ఆశాజనకంగా ఉండటమే కాదు, ప్రతి పేషెంట్ ఈ ప్రయాణాన్ని ఆత్మవిశ్వాసం మరియు మద్దతుతో, వారు సమర్థుల చేతుల్లో ఉన్నారని తెలుసుకుని, ఈ ప్రయాణాన్ని కొనసాగించేలా చూడటం" అని ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ బంజారాహిల్స్లోని ఐవిఎఫ్ కన్సల్టెంట్ డాక్టర్ విజయ మాధురి ముగించారు.

# వరదల్లో నిండా మునిగిన రైతాంగాన్ని వంచనతో మళ్లీ ముంచారు:కెటిఆర్



హైదరాబాద్,అక్టోబర్ 10ప్రజావినికిడి:
వరదల్లో నిండా మునిగిన రైతాంగాన్ని సర్కార్ వంచనతో మళ్లీ ముంచిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. రైతులకు పరిహారమా..? పరిహాసమా..? అని ఎక్స్ వేదికగా కెటిఆర్ ప్రశ్నించారు. లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటే, వేల ఎకరాలకే అరకొర సాయం చేసి చేతులు దులుపుకోవడం అన్యాయమని అన్నారు. 4. 15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పిన మాటలు, వ్యవసాయ శాఖ ఇచ్చిన నివేదిక వాస్తవం కాదా%ొ%? అని అడిగారు. పంట నష్టం అంచనాలను తలకిందులుగా ఎందుకు మార్చేశారని, ఏకంగా 3 లక్షల 35 వేల ఎకరాలు ఎలా ఎగిరిపోయాయని విమర్శించారు.79, 574 ఎకరాలకే కంటి తుడుపుగా పరిహారం ఇచ్చి మమ అనిపించడం దారుణమని ఆరోపించారు. అపార నష్టంతో అల్లాడుతున్న రైతులను ఆదుకునే విషయంలోనూ ఉదారంగా వ్యవహరించలేరా..? మానవత్వం ప్రదర్శించలేరా..? అని ప్రశ్నించారు. 5.20 లక్షల ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లిందని కేంద్ర బృందానికి రాష్ట్రం నివేదిక ఇచ్చింది నిజం కాదా..? ఇప్పుడు ఇంత భారీ కోతలా అంటూ కెటిఆర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. అన్నదాత ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడం ప్రభుత్వాల బాధ్యత అని, ఆ బాధ్యత నుంచి తప్పించుకోకుండా నష్టం వాటిల్లిన ప్రతి ఎకరానికి పరిహారం అందించాలని కోరారు. రుణమాఫీలో దగా జరిగింది, రైతుభరోసా జాడ పత్తా లేదు.. వరదలు ముంచెత్తి నష్టాల్లో, కష్టాల్లో కూరుకుపోయిన రైతులకు అండగా నిలవట్లేదు అంటూ ధ్వజమెత్తారు. అన్నదాతపై ఎందుకీ వివక్ష..? అని కెటిఆర్ ప్రశ్నించారు.

# సమీకృత గురుకు భవనాలకు నేడు శంకుస్థాపన

**రాష్ట్రవ్యాప్తంగా 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో భూమిపూజ**
**కొందుర్గులో పాల్గొననున్న సీఎం రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్/కొందుర్గు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల భవన నిర్మాణ పనులు శుక్రవారం ప్రారంభం కానున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో ఈ భవనాలకు ప్రభుత్వం శంకుస్థాపన చేయనుంది. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కొందుర్గులో సమీకృత గురుకుల పాఠశాల భవన భూమిపూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు.
అదేవిధంగా ఇతర ప్రాంతాల్లో జరిగే కార్యక్రమాల్లో మంత్రులు, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు. శంకుస్థాపన ఏర్పాట్లకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గురువారం సచివాలయం నుంచి ఆయా జిల్లా కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. కొందుర్గులో నిర్వహించే కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మధిర నియోజకవర్గంలో జరిగే కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొంటారని సీఎస్ చెప్పారు. ఈ కార్యక్రమాలకు ఆయా జిల్లాలకు చెందిన ప్రజా ప్రతినిధులందరినీ ఆహ్వానించాలని సూచించారు.
ఇప్పటికే సంబంధిత అధికారులు శంకుస్థాపన జరిగే ప్రాంతాన్ని పరిశీలించినట్లు కలెక్టర్లు సీఎస్‌కు వివరించారు. ప్రస్తుతం భూమి లభ్యత ఉన్న 28 నియోజకవర్గాల్లో శంకుస్థాపన నిర్వహిస్తున్నామని, రెండో దశలో ఇతర ప్రాంతాల్లో భూమిని గుర్తించే ప్రక్రియ కొనసాగుతోందని సీఎస్ చెప్పారు.

**మొదటి విడత కింద ఎంపిక చేసినవి..**
కొడంగల్, మధిర, హుస్నాబాద్, నల్లగొండ, హుజూర్‌నగర్, మంథని, ములుగు, పాలేరు, ఖమ్మం, వరంగల్, కొల్లాపూర్, అందోల్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట్, స్టేషన్ ఘన్‌పూర్, తుంగతుర్తి, మునుగోడు, చెన్నూరు, షాద్‌నగర్, పరకాల, నారాయణ్ ఖేడ్, దేవరకద్ర, నాగర్ కర్నూల్, మానకొండూర్, నర్సంపేట నియోజకవర్గాలున్నాయి.

**కొందుర్గులో సీఎం సభ**
రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలో రూ.125 కోట్లతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ చేయనున్నారు. అనంతరం బహిరంగసభలో మాట్లాడ నున్నారు. ఇందుకోసం కొందుర్గు శివారులోని 109 సర్వే నంబర్‌లో 20 ఎకరాలను కేటాయించారు. సీఎం రాక నేపథ్యంలో జిల్లా కలెక్టర్ శశాంక, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పనులను పర్యవేక్షించారు.

# వర్గీకరణ తర్వాతే నోటిఫికేషన్లు ఇవ్వాలి

**సీఎంను మాదిగ జాతి నమ్మే పరిస్థితి లేదు**

**16న వరంగల్‌లో భవిష్యత్ కార్యాచరణ: మందకృష్ణ మాదిగ**



హైదరాబాద్,
అక్టోబర్ 10ప్రజావినికిడి:
మాదిగలను నమ్మించటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ని ప్రకటనలు చేసినా మాదిగ జాతి నమ్మే పరిస్థితి లేదని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపకాధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మండిపడ్డారు.మాదిగలకు సీఎం వ్యతిరేకమని, ఎప్పటికీ ఆయన్ను మాదిగల ద్రోహిగానే పరిగణిస్తామని ధ్వజమెత్తారు. వర్గీకరణ ప్రక్రియ జరగకుండా 11వేల టీచర్ పోస్టుల భర్తీ చేసి మాదిగ జాతికి ద్రోహం చేశారని విమర్శించారు. వర్గీకరణ ప్రక్రియ జరిగే వరకు కొత్త నోటిఫికేషన్లు పక్కన పెట్టాలని డిమాండ్ చేశారు.
ఎస్సీ వర్గీకరణపై కమిషన్ నివేదిక వచ్చాకే కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేస్తామని సీఎం శాసనసభలో చేసిన ప్రకటనకు విలువలేదని విమర్శించారు. అక్టోబరు, నవంబరులో నిర్వహించే గ్రూప్ 1, 2 పరీక్షలకు వర్గీకరణ వర్తింపజేయాలని గ్రూప్ 3ని రద్దు చేయాలని కోరారు. వర్గీకరణ అంశం తేలకుండా పరీక్షలు నిర్వహిస్తే మాదిగ కులాలు నష్టపోతాయని పేర్కొన్నారు. అలాగే గ్రూప్ 4 ఫలితాలను నిలిపివేయాలని కోరారు. వర్గీకరణ చట్టం చేతికి వచ్చే వరకు సీఎంను నమ్మేదిలేదని పేర్కొన్నారు. ఈ నెల 16న వరంగల్‌లో జిల్లా, మండల, జాతీయ నాయకులతో సమావేశాన్ని నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ

# మీ జమిలి మాకొద్దు:కేరళ అసెంబ్లీ

హైదరాబాద్,అక్టోబర్ 10ప్రజావినికిడి:
ఒకే దేశం , ఒకే ఎన్నికలు (జమిలి ఎన్నికలు) నిర్ణయం మానుకోవాలని కేరళ అసెంబ్లీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు గురువారం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ఆమోదించారు. జమిలి ఎన్నికలపై ఏర్పాటు అయిన కోవింద్ కమిటీ నివేదికను ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు సాధ్యాసాధ్యాలను సానుకూలం చేసుకుని జమిలి నిర్వహణకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ దశలోనే వామపక్ష కూటమి ప్రభుత్వం నుంచి జమిలి నిర్ణయం ఉపసంహరణకు తీర్మానం వెలువడటం కీలకం అయింది. జమిలి ప్రతిపాదన అప్రజాస్వామికం అని అసెంబ్లీ తీర్మానంతో స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పినరయి విజయన్ తరపున అసెంబ్లీలో ఈ తీర్మానాన్ని రాష్ట్ర అసెంబ్లీ వ్యవహారాల మంత్రి ఎంబి రాజేష్ ప్రవేశపెట్టారు. దేశంలోని సమాఖ్య విధానానికి ఈ జమిలి ప్రతిపాదన అడ్డంకిగా మారుతుందని తీర్మానంలో ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర అసెంబ్లీలో బిజెపికి ఇప్పుడు ఎమ్మెల్యేల ప్రాతినిధ్యం లేదు.అన్ని పక్షాల మద్దతుతో జమిలి వ్యతిరేక తీర్మానం ఆమోదం పొందింది. జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తూ తీర్మానం వెలువరించిన తొలి రాష్ట్ర అసెంబ్లీ కేరళనే అయింది. దేశంలోని వైవిధ్యపు సామాజిక, సాంస్కృతిక, రాజకీయ అంతర్లీన లక్షణాలకు జమిలి ప్రక్రియ గండికొడుతుంది. ఎన్నికల వ్యయ భారం తగ్గించేందుకు జమిలి తీసుకువస్తున్నట్లు కేంద్రం ప్రకటించడం అసంబద్ధం అని తీర్మానంలో తెలిపారు. ఎన్నికల వ్యయాన్ని కుదించేందుకు అనేక మార్గాలు ఉన్నాయి. పరిపాలన సజావుగా సాగేందుకు వేరే చర్యలకు దిగవచ్చు. వీటిపై దృష్టి సారించకుండా జమిలికి కేంద్రం జై కొట్టడం దురుద్దేశపూరితం అని తీర్మానంలో స్పష్టం చేశారు. రాజ్యాంగ హక్కులు, ప్రజల భావనలకు , ఇప్పటివరకూ నెలకొని ఉన్న సంవిధానానికి కేంద్రం ప్రతిపాదన విరుద్ధం అవుతోందని విమర్శించారు. జమిలి ఆలోచనలు అన్ని కూడా ఆర్ఎస్ఎస్ , బిజెపిల కలిసికట్టు కేంద్రీకృత అధికార చలామణి అజెండా కోణంలో రూపుదిద్దుకున్నవే అని మంత్రి రాజేష్ పేర్కొన్నారు.సెప్టెంబర్ 18వ తేదీన కేంద్ర కేబినెట్ రామ్‌నాథ్ కోవింద్ కమిటీ నివేదికకు ఆమోదం తెలిపింది. దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కమిటీ ఏర్పాటు జరుగుతుందని పేర్కొంది. ఈ విధంగా దేశంలో ఒకే సారి ఎన్నికల విధానాన్ని వేగవంతం చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంది.

# మరోసారి దాతృతం చాటుకున్న పవన్ కల్యాణ్

**రూ. 60 లక్షలు వెచ్చించి పాఠశాలకు క్రీడా మైదానాన్ని కొనుగోలు**



అమరావతి అక్టోబర్ 10ప్రజావినికిడి:
ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అన్నమయ్య జిల్లాలోని మైసూరవారిపల్లి పాఠశాలకు పవన్ తన సొంత నిధులతో క్రీడా మైదానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. రైల్వే కోడూరు నియోజకవర్గం, మైసూరవారిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన భూమిని అన్నమయ్య జిల్లా కలెక్టర్, రాజంపేట సబ్ కలెక్టర్ సమక్షంలో గ్రామ పంచాయతీకి అందజేశారు. పవన్ కళ్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్ నుంచి రూ. 60 లక్షలు వెచ్చించి పాఠశాలకు సమీపంలో ఎకరం స్థలాన్ని కొనుగోలు చేశారు. ఈ స్థలాన్ని మైసూరవారిపల్లి గ్రామ పంచాయతీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించారు.

# కూల్చివేతలతో ప్రజల్లో భయాందోళనలు: కిషన్‌రెడ్డి

**అస్తవ్యస్త విధానాలతో కాంగ్రెస్ పాలన**
**బీఆర్ఎస్ బాటలోనే రేవంత్ సర్కారు**




హైదరాబాద్,అక్టోబర్ 10ప్రజావినికిడి:
బీఆర్ఎస్ ప్రభుత్వంలాగానే కాంగ్రెస్ సర్కారు కూడా అస్తవ్యస్త విధానాలతో పాలన కొనసాగిస్తోందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు.
బీఆర్ఎసలాగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అనాలోచితంగా వ్యవహరిస్తుండడంతో లక్షలాది మంది ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారన్నారు. మూసీ సుందరీకరణకు బీజేపీ వ్యతిరేకం కాదని చెప్పారు. కానీ, ఆ పేరు చెప్పి, పేదల ఇళ్లు కూల్చడమేంటని నిలదీశారు. మూసీతో ముడిపడి ఉన్న నగర మురుగునీటి వ్యవస్థకు పరిష్కారం చూపకుండా పేదల ఇళ్లు కూల్చి, వేలాది మంది బాధితులను ఎలా ఆదుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.గతంలో బీఆర్ఎస్ కూడా పేదల ఇళ్లు మార్కింగ్ చేసిందని, స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో వెనకడగు వేసిందని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రంగారెడ్డి రూరల్, అర్బన్, హైదరాబాద్ సెంట్రల్, మహంకాళి, గోల్కొండ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పార్టీ అధ్యక్షులు, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లతో కిషన్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ కట్టాలని, ఆ తర్వాతే సుందరీకరణ పనులు చేపట్టాలని ప్రభుత్వానికి సూచించారు. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం అయ్యప్ప సొసైటీలో అక్రమ కట్టడాలంటూ కొన్ని కూల్చివేతలు చేపట్టి భయభ్రాంతులకు గురిచేయగా, ఇప్పుడు హైడ్రా పేరిట కాంగ్రెస్ కూడా అదే పనిచేస్తోందని మండిపడ్డారు.

# జనవరిలో సెట్స్‌పైకి మహేశ్‌బాబు సినిమా



మహేశ్‌బాబు కథానాయకుడిగా ప్రముఖ దర్శకుడు రాజమౌళి ఓ భారీ ప్రాజెక్ట్ తెరకెక్కించనున్న విషయం తెలిసిందే. ఎస్‌-ఎస్ఎంబి29 ఇది ప్రచారంలో ఉంది. భారీ బడ్జెట్‌తో ప్రతిష్ఠాత్మక స్థాయిలో తెరకెక్కనున్న ఈ సినిమా గురించే సినీ ప్రియులందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే చిత్ర రచయిత విజయేంద్ర ప్రసాద్ తాజాగా ఎస్ఎస్ఎంబి29 షూటింగ్ గురించి మాట్లాడారు. 'మాస్టర్ క్లాస్ బై మిస్టర్ విజయేంద్ర ప్రసాద్' అనే కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. జనవరి నుంచి మహేశ్ – రాజమౌళి మూవీ షూట్ ప్రారంభం కానుందని చెప్పారు. ఈ కథ రాయడానికి దాదాపు రెండేళ్లు టైమ్ పట్టిందన్నారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై సినీ ప్రియులు, ముఖ్యంగా మహేశ్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించ నున్నారు. దుర్గా ఆర్ట్స్‌పై కె.ఎల్.నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటి వరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఆవిష్కరించబోతున్నారని రచయిత విజయేంద్రప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మహేశ్ బాబు విభిన్నమైన లుక్‌లో కనిపించనున్నారని సమాచారం. ఈ చిత్రానికి 'గరుడ' అనే టైటిల్ ఫిక్స్ అవకాశం ఉందని ప్రచారం.

# పండగ రేసులో అబ్బవరం "క"



కిరణ్ అబ్బవరం హీరోగా పీరియాడికల్ థ్రిల్లర్ జోనర్ లో తెరకెక్కుతోన్న మూవీ 'క'. ఈ సినిమాతో సుజిత్, సందీప్ దర్శకులుగా పరిచయం అవుతున్నారు. భారీ బడ్జెట్ తో శ్రీ చక్రాస్ ఎంటర్టైన్మెంట్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది. పాన్ ఇండియా రేంజ్ లో ఐదు భాషలలో ఈ మూవీని ప్రేక్షకుల ముందుకి తీసుకొని రాబోతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. గ్రామీణ నేపథ్యంలో 'క' మూవీ కథని దర్శకులు చెబుతున్నారు. కిరణ్ అబ్బవరం కూడా ఈ చిత్రానికి నిర్మాణ భాగస్వామిగా ఉన్నాడు. ఇప్పటికే ఈ మూవీ థియాట్రికల్ బిజినెస్ క్లోజ్ అయిపోయింది. వంశీ నందపాటి ఈ సినిమా థియాట్రికల్ రైట్స్ ని కొనుగోలు చేశారు. అన్ని భాషలలో మంచి ధరకి ఈ మూవీ రైట్స్ అమ్ముడయ్యాయని తెలుస్తోంది. మలయాళంలో ఈ చిత్రాన్ని దుల్కర్ సల్మాన్ తన సొంత బ్యానర్ పై రిలీజ్ చేయబోతూ ఉండటం విశేషం. రీసెంట్ గా ఈ మూవీ నుంచి జాతర వీడియో సాంగ్ ని ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చారు. సామ్ సి.ఎస్ అందించిన సంగీతం ఈ సినిమాకి మరింత మైలేజ్ తీసుకొచ్చేలా ఉంది. ఇదిలా ఉంటే 'క' చిత్రాన్ని అక్టోబర్ రెండో వారంలో రిలీజ్ చేయాలని మేకర్స్ అనుకున్నారు. అయితే ప్యాచ్ వర్క్ తో పాటు పోస్ట్ ప్రొడక్షన్ ఇంకా కంప్లీట్ చేయాల్సి ఉందంట. దీంతో ఈ రిలీజ్ డేట్ ని దీపావళికి వాయిదా వేసినట్లు టాక్ వినిపిస్తోంది. దీపావళి కనుకగా శివకార్తికేయన్, సాయి పల్లవి జోడీగా నటించిన తమిళ్ మూవీ అమరన్ రిలీజ్ కాబోతోంది. అలాగే దుల్కర్ సల్మాన్ హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న లక్కీ భాస్కర్ కూడా ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. ఈ సినిమాలపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. వీటికి పోటీగా ఇప్పుడు కిరణ్ అబ్బవరం తన పాన్ ఇండియా మూవీ 'క' ని థియేటర్స్ లోకి తీసుకురావాలని ఫిక్స్ అయినట్లు టాక్ వినిపిస్తోంది. అయితే మేకర్స్ మాత్రం రిలీజ్ పై అఫీషియల్ గా ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. ఒక వేళ దీపావళి రేసులో కిరణ్ అబ్బవరం ఉంటే మాత్రం కచ్చితంగా టఫ్ ఫైట్ ఉంటుందని అంచనా వేస్తున్నారు. కిరణ్ అబ్బవరం కూడా 'క' సినిమాపై చాలా నమ్మకంగా ఉన్నాడు. ఈ చిత్రం తన ఇమేజ్ ని మార్చేస్తుందని బలంగా విశ్వసిస్తున్నాడు. ఈ సినిమాలో నయన సారిక, తన్వి రామ్ హీరోయిన్స్ గా నటించారు. కిరణ్ అబ్బవరం 'రూల్స్ రంజన్' సినిమాతో చివరిగా గత ఏడాది ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. దాని తర్వాత కొంత గ్యాప్ తీసుకొని 'క' తో సక్సెస్ కొట్టాలని గట్టిగా ప్రయత్నం చేస్తున్నాడు.

# ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి 'మహాకాళీ'



హనుమాన్' తో ప్రేక్షకులను మంత్రముగ్దులను చేసిన క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్‌లో వరుస చిత్రాలు వస్తాయని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ క్రమంలో జై హనుమాన్ రూపొందుతున్నట్లు ప్రకటించి ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచారు. ఈ నేపథ్యంలో ఈ యూనివర్స్‌లో తానొక్కడినే కాకుండా ఇతరుల దర్శకత్వం లోనూ సినిమాలు వస్తాయని తెలిపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా ఈ యూనివర్స్‌లో మూడో చిత్రంగా ఫస్ట్ ఇండియన్ ఉమెన్ సూపర్ హీరో చిత్రం మహాకాళి రాబోతున్నట్లు తాజాగా ఈ రోజు(గురువారం) అధికారికంగా ప్రకటించి సినిమా ఎనౌన్స్‌మెంట్ గ్లిమ్స్ విడుదల చేశారు. ప్రశాంత్ వర్మ కథ, స్క్రీన్ ప్లే అందించిన ఈ మూవీకి పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహిస్తుండగా దుగ్గల్ సమర్పణలో స్టూడియోస్ బ్యానర్‌పై రివాజ్ రమేష్ దుగ్గల్ నిర్మాణ రంగంలోకి అడుగుపెడుతోంది. ఈ సినిమాను పాన్ ఇండియాగా ఐమాక్స్ 3డీలో విడుదల చేయనున్నారు. బెంగాల్ నేపథ్యంలో ఆధ్యాత్మిక మరియు పౌరాణిక అంశాలను మిళితం చేస్తూ అద్భుతమైన విజువల్స్, ఎమోషనల్ గ్రిప్పింగ్ కథనంతో ఈ 'మహాకాళి' అనే సినిమాను తెరకెక్కిస్తున్నట్లు ప్రకటించారు. ఇది భారతదేశం నుంచి వస్తున్న మొదటి మహిళా సూపర్ హీరో చిత్రం, విశ్వంలోనే అత్యంత క్రూరమైన సూపర్ హీరో చిత్రంగా మేకర్స్ అభివర్ణించారు. తజాగా విడుదల చేసిన పోస్టర్‌లో ఒక అమ్మాయి తన తలను పులికి తాకించి ఉండడం బ్యాగ్రౌండ్‌లో విలేజ్ సెటప్ ఉండి ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.



# రెమ్యునరేషన్ తగ్గించినా సినిమాలు రావడంలేదా?

టాలీవుడ్‌లో స్టార్ హీరోలందరితోనూ నటించిన పూజా హెగ్డే, ఒకప్పుడు టాప్ హీరోయిన్లలో ఒకరుగా రాణించింది. అయితే, ఆ తరువాత వరుసగా వచ్చిన ఫ్లాపులు ఆమె కెరీర్‌కు గట్టి దెబ్బ కొట్టాయి. ఇటీవల పలు చిత్రాల్లో నటించినా, బాక్సాఫీస్ వద్ద మంచి ఫలితాలు రాకపోవడంతో పూజా కెరీర్‌కి బ్రేక్ పడింది. అలాగే పలు చిత్రాల నుంచి ఆఫర్లు వచ్చినప్పటికీ, ఆమె భారీ రెమ్యునరేషన్ అడగడం వల్ల నిర్మాతలు ఆమెతో సినిమాలు చేయడానికి వెనుకంజ వేశారు. గతంలో పూజా హెగ్డే తన సినిమా షూటింగ్ సమయంలో చేసిన డిమాండ్లు కూడా కొన్ని సమస్యలకు కారణమయ్యాయని టాక్ వచ్చింది. ఆమె స్టాఫ్ కూడా పెద్ద మొత్తంలో పే కోరడం, స్టార్ హోటల్ లో ఉండటం వంటి వివిధ విషయాల్లో నిర్మాతలను ఇబ్బందులకు గురి చేసినట్లు కథనాలు వెలువడ్డాయి. పూజా అప్పుడు పెద్ద స్టార్ హీరోయిన్ గా ఉండటంతో, నిర్మాతలు ఈ ఖర్చులను భరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కానీ, ఆ తరువాత వరుసగా వచ్చిన ఫ్లాపులతో పూజా ఇమేజ్ కాస్త తగ్గింది. దీని వల్ల ఆమెకు పెద్దగా ఆఫర్లు రావడం ఆగిపోయింది. టాలీవుడ్ లో పూజా హెగ్డే స్థానంలో పలు యంగ్ హీరోయిన్లు వచ్చి అవకాశాలు దక్కించుకుంటున్నారు. కొన్ని సినిమాల్లో ఆమెను యంగ్ హీరోయిన్‌లతో రీప్లేస్ చేశారు. ఇక పూజా హెగ్డేకు ఆశించినంత పెద్ద ప్రాజెక్టులు కుదరడం లేదనుకున్న కారణంగా, ఆమె తన రెమ్యునరేషన్ తగ్గించుకోవాలని నిర్ణయం తీసుకుందట. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ విజయ్ తో సినిమా చేసేందుకు పూజా తక్కువ రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇది ఆమె సాధారణంగా తీసుకునే పారితోషకం కంటే దాదాపు అర్థం వరకు తక్కువే అని తెలుస్తోంది. అయితే, రెమ్యునరేషన్ తగ్గించినా కూడా, పూజా హెగ్డేకు టాలీవుడ్‌లో పెద్దగా ఆఫర్లు రావడం లేదు. తెలుగు సినీ పరిశ్రమలో నిర్మాతలు ఆమెను కథానాయికగా సెలెక్ట్ చేయడానికి ఆసక్తి చూపడం లేదు. ఈ నేపథ్యంలో పూజా మళ్ళీ టాలీవుడ్ లో తిరిగి అవకాశాలు పొందాలని చూస్తున్నప్పటికీ, ఆమెకు పెద్దగా ప్రాజెక్టులు రావడం లేదు. ఇప్పటికైనా పూజా తన కెరీర్‌పై కాస్త దృష్టి పెట్టి, కొత్త కథలకు అవకాశం ఇవ్వాలని భావిస్తోంది. పూజా హెగ్డేకు ప్రస్తుతం కోలీవుడ్‌లో, బాలీవుడ్‌లో పలు ప్రాజెక్టులు ఉన్నా, టాలీవుడ్ లో మాత్రం ఆమెకు ఆశించిన స్థాయిలో అవకాశాలు దక్కడం లేదు. టాలీవుడ్ లో మళ్ళీ సక్సెస్ అందుకోవాలంటే, పూజా మరో మంచి హిట్ కొట్టాల్సిందే.

# సూపర్ హీరోగా బాలయ్య..

## పూనకాలు లోడింగ్ అంటున్న అభిమానులు..



నందమూరి బాలకృష్ణ.. ఈ పేరు టాలీవుడ్ లో ఓ బ్రాండ్ తో సమానంసినిమా ఇండస్ట్రీలోనే కాదు ఎక్కడైనా సరే బాలయ్య పాట మోగందే ఫంక్షన్ పూర్తయిన ఫీల్ రాదు. జై బాలయ్య అనేది చాలామందికి ఓ ఎమోషన్ అంటే ఆశ్చర్యం కూడా లేదు. నందమూరి తారక రామారావు నట వారసుడిగా సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టి.. తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న లెజెండరీ యాక్టర్ బాలయ్య. ఎన్నో బ్లాక్బస్టర్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ గా బాక్సాఫీస్ ను బంతాట ఆడేశాడు బాలయ్య.. కాలంతోపాటు పాత్రాలను మారుస్తూ.. వైవిద్యమైన స్టోరీలకు కేరాఫ్ అడ్రస్ గా కొనసాగుతున్నాడు. %ూశ్రీంశీ =ఝు౦% – ఆ పాట నాకు చాలా స్పెషల్ అంటున్న ఆలియా.. ఆరు పదుల వయసు దాటిన ఈ హీరోకి యువతలో ఏ రేంజ్ క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. హీరోగా మాత్రమే కాకుండా ఓ సంఘ సేవకుడిగా.. రాజకీయ నాయకుడిగా ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నాడు. ఇప్పటివరకు బాలయ్య సినిమాలకు కేవలం సినిమా థియేటర్లు మాత్రమే దడ దడలాడేవి అని అందరూ భావించేవారు..అయితే ఆహా ఓటిటి ప్లాట్ ఫామ్ లో.. అన్ స్టాపబుల్ అనే టాక్ షో తో తనలోని మరో కోణాన్ని చూపించి ఆన్లైన్ ని కూడా ఓ ఆట ఆడుతున్నాడు బాలకృష్ణ. ఈ టాక్ షోలో తనదైన చలోక్తులతో వచ్చిన అతిధులను తికమక పెడుతూ.. ప్రేక్షకులను బాగా ఎంటర్టైన్ చేస్తున్నాడు. రికార్డులకు కేరాఫ్ అడ్రస్గా నిలిచిన బాలయ్య ఖాతాలో సరికొత్త రికార్డు చేరిందని టాక్ ఇక దేనికి సంబంధించి అక్టోబర్ 11న అధికారికంగా ప్రకటన కూడా విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. కెరీర్ లో ఇంతవరకు బాలకృష్ణ కనిపించని ఓ వినూత్నమైన పాత్రలో కనిపించబోతున్నారు అనేది ఈ వార్త. అంతేకాదు ఈసారి బాలకృష్ణ ఏకంగా సూపర్ హీరో పాత్రలో కనిపించబోతున్నారు అని ఓ రేంజ్ లో పబ్లిసిటీ జరుగుతుంది. ఈ వార్త ఇలా బయటకు వచ్చిందో లేదో.. బాలయ్య అభిమానులు క్యూరియాసిటీతో ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నారు. గతంలో ఎన్టీఆర్ ఓ సినిమాలో సూపర్‌మేన్ పాత్రను పోషించి మెప్పించారు.. దీంతో బాలకృష్ణ తిరిగి తండ్రి పోషించిన పాత్రనే పోషిస్తారా అన్న టాక్ కూడా నడుస్తోంది.ఇక రేపటికి బాలయ్య పోషించబోయే ఆ సూపర్ హీరో పాత్ర పై కచ్చితంగా ఓ క్లారిటీ వస్తుంది.

# వీడ్కోలు మిత్రమా..!

## రతన్ టాటా మాజీ ప్రేయసీ, బాలీవుడ్ నటీ సిమి గరెవాల్



దిగ్గజ పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్ గౌరవ చైర్మన్ రతన్ టాటా మరణం యావత్తు దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. రతన్ టాటా మృతిపట్ల సినీ, రాజకీయ ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రతన్ టాటా మరణం పట్ల ఆయన మాజీ ప్రేయసి, బాలీవుడ్ నటి సిమి గరెవాల్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మీరు ఇక లేరని అంటున్నారు. ఆ లోటు భరించడం చాలా కష్టం.. వీడ్కోలు మిత్రమా' అంటూ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటి అయిన సిమి గరెవాల్ గతంలో రతన్ టాటాతో ప్రేమలో పడ్డారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. రతన్ టాటాతో సన్నిహితంగా మెలిగినట్లు తెలిపారు. ఆ తర్వాత విడిపోయామని, అప్పటి నుంచి మంచి స్నేహితులుగా కొనసాగుతున్నట్లు వెల్లడించారు. రతన్ టాటా ఇప్పటికీ అవివాహితుడు. నాలుగు సార్లు పెళ్లి దాకా వచ్చారు కానీ మూడు ముళ్ల బంధంతో ఒక్కటి కాలేదు. లాస్ ఏంజెల్స్‌లో ఉన్నప్పుడు ఒకమ్మాయితో ప్రేమలో పడ్డాను అని టాటా చెప్పారు. 1962 ఇండో..చైనా యుద్ధం కారణంగా ఆమె తల్లిదండ్రులు ఇండియాకు పంపించేందుకు అంగీకరించలేదు. అలా లవ్ మ్యారేజ్‌కు బ్రేక్ పడిందని తెలిపారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613